


"హైమా" అన్నాను ఆశ్చర్యంగా చూస్తూ.

తెల్లని పలువరుస తళుక్కు మనిపించి— "ఇంట్లో ఒక్కడివే ఉన్నావా?" ఇల్లంతా చూస్తూ అన్నది.

"అవును. ఒక్కడినే. ఏమిటిలావచ్చావ్. నే నిక్కడ ఉంటున్నట్లు ఎవరు చెప్పారు?" ఆశ్చర్యపోతూ ప్రశ్నించాను హైమను.

"మనసుంటే మార్గమే లేదా. అయినా నిన్ను పట్టుకోవడం నా కొక లెక్కా. నీ వెక్కడున్నా ఇలా నా మనసు కనిపెట్టేస్తుంది నిన్ను" నవ్వుతూ గుండెమీద చెయ్యి ఉంచుకుని చెపుతూ చేతిలోని సూట్‌కేసును ప్రక్కకు పెటి కుర్చీలో వెనక్కు వాలింది.

హైమను, హైమ సూట్‌కేస్‌ను చూసి కంగారు పడిపోవడం మొదలు పెటింది నా మనసు. కొంప తీసి ఇక్కడ మకాం వెయ్యదు కదా. నా కొంప మునిగి పూరుకుంటుంది శ్రీమతికి గనుక తెలిస్తే. హైమ ఇలా హఠాత్తుగా రావడం నాకు ఆశ్చర్యంగానూ, ఆందోళనగానూ ఉన్నది.

"వాసూ! నా రాక నీకు ఆశ్చర్యంగా ఉంది కదూ" అన్నది నవ్వుతూ ముఖం మీద చెమట బిందువు లను కర్చీఫ్‌తో తుడుచుకుంటూ.

"అవును ... అహ ... అబ్బే ... ఇందులో పెద్ద ఆశ్చర్య మేముంది. ఏదో పని మీద ఈ వూరు వచ్చి, చూసి వెళ్దాం గదా అని ఇక్కడకు వచ్చి ఉంటావ్. ఇందులో పెద్ద ఆశ్చర్య మేముంది" అన్నాను నాలోని పిరికితనాన్ని కప్పిపుచ్చుకుంటూ.

"ప్చ్. ఏమిటో నీవు మొట్ట మొదటినుండీ అంతే వాసూ! ప్రతిదీ రాంగ్ ఎక్స్‌పెక్టేషన్ చేస్తూ ఉంటావు. నేను నిన్ను చూసి వెళ్దాం అని రాలేదు. నీ దగ్గరే ఉండిపోదామని వచ్చాను." నవ్వుతూ నా వంక చిలిపిగా చూసింది.

అదిరిపోయాను హైమ మాటలకు. నా అలజడిని బయటకు కనబడనీయకుండా ఉండటానికి ప్రయత్నిస్తూ "జోక్‌చేస్తున్నావా హైమా? మీ ఆయన వూరుకుం టాడా ఇలా నా ఇంట్లోనే ఉండిపోతా నంటే" నవ్వడానికి ప్రయత్నిస్తూ అన్నాను.

"నిజం వాసూ! నేను చెప్పేది. ఇప్పుడు ఆయనకూ, నాకూ ఏ సంబంధమూ లేదు."

"అంటే?" ఆందోళనగా అన్నాను.

"ఆయన్ని వదిలేశాను." సీరియస్‌గా అన్నది. "ఆశ్చర్యంగా ఉంది కదూ. సహజంగా మగవాడు అనే మాటలు ఇవి—'నే వదిలేశాను నా పెళ్ళాన్ని' అని కానీ మరేమా నేను 'నా భర్తని వదిలేశాన'ని చెప్పడం నీకు విరుద్ధంగా ఉంది కదూ. నిజం. ఆయన వల్ల నాకు ఏ సంసారిక సుఖమూ లేదు. నా వయసు నీకు తెలుసుకదూ—పాతిక. ఆయన వయసు యాభై. నీ కిది న్యాయంగా ఉందా. నీ వల్లనే గదా నా కీ గతి పట్టింది" కోపంగా చూస్తూ అన్నది.

"నేనా ... నేను ... నేను ... ఏం చేశాను" హైమ కళ్ళలో కి చూడలేక తడబడిపోయాను.

"నేనే చేశానని అడుగుతున్నావా? నీ కీ జన్మకు ఈ పిరికి తనం వదల దన్న మాట. మన గురించి పరాయివా డెవడన్నా అడిగితే 'నేనేం చేశా'నని" అన్నా అర్థం ఉంది. నా దగ్గర ఏమీ తెలియనట్లు మసులుతున్నావ్. నేను నిన్ను ప్రేమించాను. పోనీ నీవు వూరుకున్నావా? నీవూ నన్ను ప్రేమించానన్నావ్. రాత్రింబవళ్ళు తిరిగాము. చిన్నప్పటి నుండీ ఇంటి ప్రక్క ఇళ్ళవాళ్ళం కాబట్టి అర్ధరాత్రి పూట గోడ దూకి వచ్చి పిలిచి పనులుచేసి నన్ను అల్లరి పెట్టింది ఎవరు? నీవుకాదూ. నేను లేనిది బ్రతకలేనన్నది నీవుకాదూ ... ప్చ్ ... ప్రేమకు స్వార్థం ఉండ కూడదు వాసూ. అది స్వార్థాన్ని కోరుకోదు. మరి నీవేం చేశావు... నన్ను చేసుకుంటే కట్నం ఏమాత్రం ఇవ్వలేనటువంటి పేదవాళ్ళాయె నా తలి దండ్రులు. అందుకని మన ప్రేమకు ఫుల్‌స్టాప్ పెట్టేసి బాగా కట్నం పైగా ఉద్యోగం ఇస్తానున్న ఒక కలిసిన ఇంటి వారికి అల్లుడవై పోయావు? మన ప్రేమ తుంచేసి నీ స్వార్థాన్ని చూసుకున్నావు. మరి నాకై తే

## ఇంటర్ నేషనల్ మాడెల్



5 రవ్వలు. ఆటోమాటిక్ పిస్తోలు. 200 రవ్వలు మరియు తోలుకేసు ఉచితం. లైసెన్సు అక్కర లేదు.

దొంగలు, వన్యమృగముల బారి నుంచి మిమ్ము రక్షించుకోనండి. ప్రయాణంలో ఉపయోగకరమైనది. కళ్ళు చెదరగొట్టే మంటను కక్కుతూ ఇది పెద్ద ధ్వని చేస్తుంది. బలిష్ఠమైన నరుకులతో ఆధునిక సాంకేతిక పద్ధతులతో తయారు చెయ్యబడింది.

వెల రు. 64—50. అదనపు రవ్వలు రు. 3/— అకు నూరు. పోస్టేజి 7/— ఉదనం.

**CANON SALES - 201 CHHAPETI, ALIGARH 202001.**

## బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!

## స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి

**లోధ్ర**

75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్‌ను వాడిన స్త్రీలు ఎందరో!




ఉచిత వైద్య సలహాకు ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు, ____________
విలాసము: ____________
____________ PIN ____________

**కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్** రాయపేట, మద్రాసు-14.

ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికిందరాబాద్

## ఆనందజ్యోతి ప్రత్యేకత!

సచిత్ర వారపత్రిక

దీపావళి కొత్త సీరియల్: **ప్రేమపంజరం**
రచన: **మాదిరెడ్డి సులోచన**

నేటి కొత్త సీరియల్: **పరిష్వంగం**
రచన: **కాటూరు రవీంద్ర త్రివిక్రమ్**

కార్టూన్ సీరియల్ "ప్రసాదార్కె"
డిటెక్టివ్ సీరియల్ "బిజిలీ భగవాన్"
ఇవికాక, కొత్త శీర్షికలతో, స్త్రీలు-సమస్యలు, యువతరం, పోటీలు, కథలు, కార్టూన్లు, ఇంకా ఇతర ఫీచర్లు

ఏజెంట్లు లేనిచోట ఏజెంట్లు కావలెను!

మేనేజర్,
ఆనందజ్యోతి,
P.B. NO: 387,
చెట్లబజార్,
విజయవాడ-2


కొద్ది అందమైతే ఏడ్చింది కానీ కట్నాలు ఇచ్చి భర్తను కొనుక్కోగల తాహతు నాకు లేదాయె. అందుకే మా నాన్న తెచ్చిన రెండో పెళ్ళివాడైన ఒక యాభై ఏళ్ళ ఆయనకు పెళ్ళాన్నై కూర్చోవలసి వచ్చింది. నీవు గనుక నన్ను చేసుకుని ఉంటే నా కీ గతి పట్టేదా? ఇలా ముసలాయన పెళ్ళాన్నై నిన్ను వెదుక్కుంటూ రావలసి వస్తుందా? అంతా నువ్వే చేశావు. పైగా నేనేం చేశానని అంటున్నావే. ఎంత సిరికివాడివి వాసూ? ప్రేమించిన దాని దగ్గర కూడా తప్పు ఒప్పుకోనకుంటే నిన్నా భగవంతుడు మెచ్చడు" కోపంగా చూస్తూ అన్నది.

"నన్ను క్షమించు హైమా" తలవంచుకుని అన్నాను.

"క్షమించను" కోపంగా చూస్తూ అన్నది.

నేను ఒక సారి హైమ కళ్ళల్లోకి చూసి తిరిగి తల దించుకున్నాను.

"వాసూ! ఈ పెట్టెలో దాదాపు పదివేలు క్యాష్ ఉన్నది. ఏభై వేల రూపాయలు విలువ చేసే నగలున్నాయి. వీటితో వచ్చాను. నన్ను నీదగ్గిర ఉండనీ. మా ఆవిడ ఏమనుకుంటుందంటావా? ఆలా అంటే నన్ను మా ఇంట్లో ఉండనియ్యి. నేను మాత్రం ఇక నిన్ను వదలను. నిన్ను ప్రేమించి ప్రేమించి వడలువారిన గుండె మరొకరి దరిని ఉండలేకుంటున్నది వాసూ" జాలిగా చూస్తూ అన్నది హైమ.

అదిరిపడ్డాను హైమ మాటలకు. అంటే తను... తను... నా దగ్గిరే ఉండిపోతానంటున్నది. "ఇంపాజిబుల్" మనసులో అనుకోబోయి పైకి అనేశాను.

"పోనీ నన్ను తీసుకుని ఎక్కడైనా వెళ్ళిపో. మనిద్దరం హాయిగా ఎక్కడైనా బ్రతికేద్దాం. అప్పుడు నీ భార్యకూ, ఈ సమాజానికీ భయపడవలసిన అవసరం ఉండదు. ఎవరికీ తెలియనంత దూరంగా ఎక్కడికైనా వెళ్ళిపోదాం" నా వంక ఆరాధనగా చూస్తూ అన్నది హైమ.

"నీకేమైనా పిచ్చెక్కిందా హైమా... నో... నో... నేను నా భార్యనూ, నా కొడుకునీ వదిలి నీతోటి ఎక్కడికీ రాను. రాలేను. వాళ్ళకు అన్యాయం చెయ్యలేను" కోపంగా అన్నాను.

"వ్వాట్ నీవు రాలేవా? అవునులే ముందొచ్చిన చెవుల కంటే వెనకొచ్చిన కొమ్ములు వాడి అన్నట్లు మొన్న నీ దగ్గరకు వచ్చింది నీ భార్య. మరి నేనో? నీతో ఉండి నీతో పాటు పెరిగినదాన్ని. చిన్నప్పటి నుండి నా హృదయం అర్పించినదాన్ని. ఈ రోజు నేను నీకు ఏమీ కాను. నా కోసం ఏమీ చెయ్యలేవు. అంతేనా." జీరపోయిన కంఠంతో పలికింది హైమ.

"ప్లీజ నన్ను అర్థం చేసుకో. అప్పటి మన పరిస్థితి వేరు. మరి ఈరోజు."

నవ్వింది హైమ నన్ను చూస్తూ. ఆ నవ్వులోని హేళన నేను గమనించక పోలేదు.

"నీ కొకటి చెబుతాను విను వాసూ! ఆ మధ్య ఓ రోజు ఓ రోడ్డులో ఓక ఘటన, అదేమిటో తెలుసా? ఒక మొగుడు వెంట తన పెళ్ళాన్ని చితక బాదుతున్నాడు నడిమంత్రలో. ఏంటయ్యా ఇది' అని అడిగితే వాడి పెళ్ళాం ఇంకొకడితోనో లేచిపోబోతూంటే పట్టుకుని లాక్కొని వస్తేట్ట తన పెళ్ళాన్ని. వాడి పెళ్ళాం ఇప్పటికీ తను ప్రేమించిన వాడితో మాదు

పెళ్ళాం లేచిపోయిందట. వీడేమో వెదికి తిట్టి కొట్టి తెచ్చుకోవడం మామూలైపోయిందట... నీ అసాధ్యం కూలా అంత లేచి పోయేదాన్ని పట్టుకుని వేళ్ళాడక పోతే దాని దోవన దాన్ని పోనీక నీకెందుకట ఆ అంపటం? హాయిగా ఇంకో చక్కదనాల చుక్కను చూసి చేసుకోక...' అని అంటే ఆ పిచ్చి వెధవ ఏమన్నాడో తెలుసా... ఆ వెర్రి ముండ మీద ప్రేమ తోటి ఆ పిచ్చి వెధవకు తన గుండె పుచ్చి పోతున్న దట. దాన్ని వదిలి వాడు బ్రతకలేడట...'చూశావా ప్రేమించే హృదయాన్ని వదిలేసి దూరంగా పారిపోయే ఆ వెర్రిముండని ఏమనాలి?'' నా వంక చూసి నవ్వింది హైమ.

"తనకేం ఇబ్బంది కలిగిందో వాడివలన అందుకనే మరొకర్ని వెదుక్కుని ఉంటుంది" అన్నాను నేను.

"అదో అక్కడే పొరబడుతున్నావు. అలాంటి వాళ్ళు నీతో అంత. దీనికో ఉదాహరణ చెబుతాను విను. ఇప్పుడు మా ఇంటి ముందు ఒక కలిగిన కామందు ఉన్నాడు. పాపం ఎవడి దగ్గరో ఉండిపోయిన దాన్ని పెద్ద గొప్ప హృదయంతో పెళ్ళాడేడు. నెలరోజులుంది. అంతే ఒక రోజు ఇంటిలో ఉన్న నగా నట్రా పట్టుకుని మరొకడితో లేచిపోయింది. పాపం ఆ కామందు ఒకటే గొడవ మా ఆయన దగ్గర చూశారా... ఎంత దారుణమో. ఆదరించి తెచ్చి చేసుకుంటే ఇంకొకడితో లేచి పోయిందా, దాని పిసి తరగ. ఆ లేచిపోయేదేదో మంచి కుర్రాడితో లేచిపోయినా సంతోషిద్దును. వెధవనౌకరు వాడితో లేచిపోతుందా నా కెంత తలవంపు? ఛ్ఛ దానికి పెట్టిన సొమ్ము పోషించుకున్న దానికి పెట్టుకున్నట్టయితే అది కుక్కలాగా విశ్వాసంగా పడి ఉండేది కదా నన్నొదిలి మరొకరి దగ్గరకు చేర కుండా'' అని గోలు గోలు మనేవాడు. నేను విన్నప్పుడల్లా పొట్ట చెక్కలయ్యేలా నవ్వుకునేదాన్ని. ఆ సమయంలో నీవు భలే విచిత్రంగా గుర్తుకు వచ్చేవాడివి ఎందుకోగాని...'' నన్ను చూసినవ్వింది. ఆ నవ్వులోని అవహేళన నాకు అర్థం కాలేదు. కాదు నా మనసు తూట్లు పడుతున్నది హైమ ఒక ఆడదానితో నన్ను పోలుస్తుంటే.

"అయినా ఈ కాలంలో ప్రేమ లేమిటి నా బొంద. అంతా స్వార్థం. ప్రేమించడమంటే పది యాపిల్ పండ్లలో ఏది బాగా రంగుగా అందంగా మచ్చగా డాగు లేకుండా ఉంటే ఎలా సెలక్ట్ చేసుకుని డబ్బు లిచ్చి కొనుక్కుంటామో అలానే ఆడవాళ్ళలో ఎవరు కాస్త అందంగా నిండుగా ఆకర్షణీయంగా ఉంటారో వాళ్ళను ప్రేమ అనే ముక్కను మశాల్యంగా అడ్డు మేసేసి యాపిల్ పండును కొన్నట్లు సెలక్ట్ చేసుకోవడం లాంటిదే ఇది కూడాను. అవసరం తీరిన తరవాత ప్రేమా, లేదు దోమా లేదు—ఏమంటావ్ వాసూ? కాదనేదమ్మ నీ కుందా. . ." నవ్వింది పెద్దగా హైమ.

నేను ఏమీ మాట్లాడలేదు. నా బుర్ర తిరిగి పోతున్నది హైమ అలా అంటుంటే.

"నీవే కాదు. లస లే మగాడికి అలా అనే దమ్ములు ఉండవు. చాలెంజీ చేస్తున్నాను. నీవేమైనా నా పాయింట్ అపుట్ చెయ్యగలవా. . ." ఆవేశంగా అన్నది ముందుకి వంగి.

'లేదు' అన్నట్టు తల అడ్డంగా తిప్పాను.

'రైట్. బుద్ధిమంతుడివి. తెలివైన పని చేశావు. 'గలను' అన్నట్లయితే ఈ రోజు నీకుండేది నా చేతిలో'' నవ్వింది హైమ.

"సరే వదిలెయ్యి. మీ ఆవిడ అందంగా ఉంటుందా వా కంటే" నా కళ్ళల్లోకి చూస్తూ అన్నది.

"నీ అంత అందగత్తె కాకపోయినా అందగత్తెల్లో లెక్కే."

"నీ పెళ్ళాం నీతో సఖ్యతగా ఉంటుందా?"

"అంటే. . ."

"అంటే ఏముంది. ఇదో ఇలానే గొడవల్లో ఇరుక్కుని. . ."

"గొడవలు అంటే" చిరు కోపంగా అన్నాను.

"అంటే. తనెవర్నయినా ప్రేమించి ఆ తరవాత నీకు మల్లే ఏదైనా పరిస్థితులు అడ్డం వచ్చేసి నిన్ను వివాహం చేసుకుని ఇప్పుడు తను బాధ పడి నిన్ను బాధ పెడుతున్న దేమోనని. . ." హేళనగా నవ్వింది హైమ.

"అలాంటిది కాదు" కోపంగా అన్నాను.

"పోనీలే అదృష్టవంతుడివి. . . అవునూ. అలాంటిది కాదు అని అన్నావు. అంటే ఇంతవరకు ఎవర్నీ ప్రేమించి ఉండదని అంటావా నిన్ను తప్పితే."

"హైమా. . ." పెద్దగా అరిచాను.

"నిజమా" ఆశ్చర్యంగా కనులు పెద్దవి చేసి అన్నది.

"నీకు మల్లే పది మంది మగాళ్ళతో తిరగ మరిగింది కాదు" ఆవేశంతో కోపంగా అన్నాను. నా భార్యను అలా అంటుంటే సహించలేక.

హైమ కన్నుల్లో గిర్రున నీళ్ళు తిరిగినయ్.

చిన్నగా నవ్వింది పొంగే దుఃఖాన్ని ఆపుకుంటూ "పోనీలే వాసూ! నేను తిరగ మరిగిన దాన్నే. నీతో తిరగబట్టే! కదా నేనీ రోజు ఇలా నీ దగ్గరికి ధైర్యంగా రాగలిగింది. ఆ అలుసే నిన్ను ఇలా విధంగా మాట్లాడిస్తున్నది. మరి నీ వింత ఆవేశ పడి పోయావు కదా వాసూ. ఒకటి చెబుతాను విను నీ భార్య ఎవర్నీ ప్రేమించ లేదంటావా? నేను నమ్మను. నిన్ను గాఢంగా ప్రేమించి నేను మోస పోయాను. ప్రతి స్త్రీ హృదయంలో ఏదో సమయంలో ఎవరో ఒక మగవాడి రూపం ప్రతిష్ఠించబడి ఉంటుంది. ఆ విషయం నీకు తెలుసా. వ్యక్తురాలైన దగ్గర నుండి పెళ్ళయ్యే వరకూ ఏదో సమయంలో ఎవరినో ఒకర్ని తన హృదయంలో ప్రతిష్ఠించు కుంటుంది. అవతలి వాడిలోని అందానికో తెలివి తేటలకో గొప్ప గుణానికో లేకుంటే ధైర్య సాహసాలకో తన కేది ఇష్టమయితే అది ఎదుటి వ్యక్తిలో ఉన్నప్పుడు ఆ మగవాడి రూపం తన హృదయంలో ఏర్పరుచుకుంటూ అభిమానిస్తుంది ప్రేమిస్తుంది. ఆ విషయం తను ప్రేమించిన వాడికి తెలియనూ వచ్చు లేక లేకపోవచ్చు. అది ప్రేమ కాదా. అది పరాయి వ్యక్తిని కోరుకోవడం కాదా. పెళ్ళయిన ఎందరో ఆడవాళ్ళు పరాయి మగ వాడిని ఏదో సమయంలో తమ మనసులోనికి చోటిస్తారు. కాని వారు బయటికి వెల్లడి చెయ్యలేరు. . . తను పుట్టిన దగ్గర నుండి భర్తను తప్పితే పరాయి మగవాడిని చూసి ఆకర్షితురాలు కాని స్త్రీ ఈ


వాణిజ్య ప్రకటనలకు

# ఆంధ్రప్రభ

ఉత్తమ సాధనం

---

ఆత్మరక్షణ

లైసెన్సు అక్కరలేదు

ఆరు గుళ్ళ ఆటోమాటిక్ రివాల్వర్ కొనుమ్ము, మీ కుటుంబాన్ని దొంగల బారి నుంచి, వన్యమృగముల బారినుంచి రక్షిస్తుంది కళ్ళు మిరుమిట్లు గొలిపే మంటతోడి భయంకర ధ్వని శత్రువును బెదర కొట్టుతుంది




తుపాకీ నలుపు రంగుది ఖరీదు 66/50 అసలు తోలు కేసు మరియు 100 గుళ్ళు ఉచితం. ప్యాకింగు మరియు పోస్టేజి రు 8/50లు మనియార్డరుద్వారా ముందుగ పంపవలెను. అదనపు గుళ్ళు 100 రు. 5/-లు.

JAPAN SALES (APW)
Phapala, ALIGARH (UP)

---

వీకు బేజ / బాబుకావాలా



ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలచే నిరాశ చెందిన సోదరీ సోదరులు అనేకులు మా సలహా వలన సంతాన వంతులయి ఉచిత యోగ్యత పత్రములు కలవు. స్త్రీ పురుష వంధ్యాదోష నివారణ నిపుణులు. ఉచిత వివరములకు

శ్రీ నాగార్జున మూలిక కుటీరం

రైల్వేస్టేషన్ వద్ద, రామాలయం వీధి.

తెనాలి - 2.

ఈ ప్రపంచంలోనే లేదు—ఛాలెంజి చెయ్యగలను. 'నే గొకదాన్ని గలను' అన్న ఆడది ఎవతైనా ఉంటే నా దగ్గిరికి తీసుకురా. నిలువునా చీరేస్తాను. ఇప్పుడు చెప్పు నీ భార్య ఎవరి పట్లనైనా ఇంతవరకు ఆకర్షితురాలై ఉండదం టావా." కోపంగా చూస్తూ అన్నది.

"హైమా! నీకు వివేకం నశిస్తున్నది. లేకుంటే ఇలా మాట్లాడవ్. నీవు చెప్పేది నిజం అయి ఉండనూ వచ్చు! కాకపోనూ వచ్చు. కానీ నీవు ఇలా మాట్లాడడం చాలా అసహ్యంగా ఉన్నది" కోపంగా అన్నాను.

నా మాటలకు నవ్వి పిచ్చి వాడిలా చూసి హైమ పెద్దగా నవ్వింది.

"నీ భార్య గురించి ఎత్తడం వల్ల నీకు కోపం వచ్చింది వాసూ. నీ పెళ్ళాం మీద నా కేం కష్టం లేదు. చేసుకున్న వాడిని తప్పితే మరొకర్ని తన హృదయంలో నింపుకోని స్త్రీ ఉంటుందా అని నా కో ధర్మ సందేహం. ఏమంటావ్ నని నీతో మాట్లాడించాను ... సర్లే ... ప్రస్తుతం ఈ టాపిక్ని అలా వదిలేద్దాం. ఒళ్ళంతా ఉక్కగా ఉంది గాని బాత్‌రూమ్ చూపించు. చల్లగా స్నానంచేసి వస్తాను ... ఆకలి వేస్తున్నది. హోటల్‌నుండి కారియర్ తెప్పించు" అంటూ లేచి నిలబడింది హైమ.

బాత్‌రూమ్ చూపించాను. హైమ స్నానానికి వెళ్ళింది. ఉస్సురుమంటూ కుర్చీలో కూలబడ్డాను. హైమను గాఢంగా ప్రేమించేను మొదట్లో. ఇప్పుడూ ప్రేమిస్తూనే ఉన్నాను. కానీ హైమను నేను మోసం చేశాను పెళ్ళిచేసుకుంటానని చెప్పి. అందుకు నేను ఒప్పుకుంటాను. హైమను పెండ్లి చేసుకుందా మనుకున్నాను కానీ నాకో చెల్లెలుంది. మరి నా చెల్లెలికి పెళ్ళి కావాలంటే కట్నం కావాలి. కట్నం ఇచ్చే స్తోమతు నాకులేదు. అందుకే మంచి ఉద్యోగం ఇప్పించి కట్నం బాగా ముట్టజెపుతానన్న కలిగిన సంబంధం వచ్చేసరికి స్వార్థం నాలో పోటు చేసుకుంది. వచ్చే కట్నంతో నా చెల్లెలి పెళ్ళి చేసెయ్యొచ్చు. ఉద్యోగమూ వస్తుంది. అదే హైమను చేసుకుంటే ఉద్యోగమూ ఉండేది కాదు. నా చెల్లెలికి పెళ్ళిచేసి ఉండేవాడినీ కాను. అందుకే స్వార్థ పూరితుడ నయ్యాను. హైమను మోసం చేశాను. నాకు బాధగానే ఉంది. ఏం చెయ్యను. హైమా నన్నిలా అనటం సబబే తప్పు నాది కాబట్టి. కానీ హైమ ఇలా వచ్చేసి నా దగ్గర ఉండిపోతానంటుంటే ...

"నా నుండి ఎలా తప్పించుకుందామా అని ఆలోచన చేస్తున్నావా. ఉపాయం కావాలంటే నేనే చెబుతాలే. గాని ముందు నాకు ఆకలిగా ఉంది. హోటల్‌కి వెళ్ళి కారియర్ పట్రా వాసూ" నవ్వు నా చీర వంటికి చుట్టబెట్టుకుని వచ్చి నా ప్రక్కన నిలబడింది హైమ.

కొద్ది క్షణాలు అచేతనంగా ఉండిపోయాను. వక్షం మీదుగా చీర వెళ్ళి పొడవాళ్ళ వరకూ చుట్టుకుంది. భుజాల మీద మెడమీద ముఖం మీద నీటి బిందువులు. తెల్లటి మెడ క్రింది భాగం ఎత్తైన వక్షం. తెల్లటి పాదాలు. పెద్ద పెద్ద కళ్ళు. ఆ ఎర్రని పెదాలు. పిరుదులకు తగులుతున్న జడ. అప్సరసలా ఉంది.

"ఏమిటి సభ్యతలేకుండా ఆ చూపులు. పెళ్ళి అయినా కూడా ఇంకా వెధవ ఆలోచనలు పుట్టుకొస్తునే ఉన్నా యన్న మాట" చిలిపిగా నవ్వింది.

తడబడి పరుగెత్తినట్లు లేచి నిలబడ్డాను. "హోటల్ దాకా వెళుతున్నాను. కారియర్ పట్రావడానికి" అంటూ గబగబా బయటకు నడిచాను.

నా వెనుక హైమ నవ్వినట్లు గుర్తు.

నేను హోటల్ నుండి కారియర్‌తో వచ్చేసరికి అందంగా అలంకరించుకుని ఉంది హైమ. చీకటి పడింది. వెలుతురుగా ఉన్న ట్యూబ్‌లైట్‌లో మరీ అందంగా కనిపిస్తున్నది హైమ.

చిన్నప్పుడు నేను చేసే చిలిపి పనులు గుర్తుకు తెస్తూ ఉంటే మధ్య మధ్య నవ్వుతూ హైమతో పాటు భోజనం పూర్తి చేశాను.

కొద్దిసేపు హైమ ఆ కబురూ ఈ కబుర్లూ అంటూ ఏవేవో చెప్పి "ఇక నాకు నిద్ర వస్తున్నది బాబూ" అంటూ లేచింది.

ప్రక్క గదిలో హైమకు పడక ఏర్పాటు చేశాను. "స్వీట్ డ్రీమ్స్" అనేసి నవ్వి నే చూపించిన గదిలోకి వెళ్ళి మంచం మీద పడుకున్నది. నేను ఇవతలి గదిలో పడుకుండి పోయాను. అవతలి గదిలో ఒంటరిగా హైమ. హైమలో అందం పెరుగుతున్నది అనిపించింది నాకు.

మంచంమీది నుండి లేచి నిలబడ్డాను. తెరిచి చూశాను కిటికీ తలుపులను. కనులు మూసుకుని పడుకుని ఉన్నది హైమ. పైట కొద్దిగా చెదిరి ఉంది వక్షం మీది నుండి. హైమ గుండెలు బరువుగా కదులుతున్నాయి ఊపిరి పీలుస్తూంటే. నేనిన్నాళ్ళు ప్రేమించుకునే రోజుల్లో నాకు తెలియనిది కాదు హైమ శరీరం. హైమ గుండెల నిండా ఉన్నాను నేను. నా కభ్యంతరం ఉండదు. ఒక్కసారి హైమను నా దాన్నిగా చేసుకోవాలని బలమైన కోరిక కలుగసాగింది. వెంటనే తెరుచుకుంది తలుపునెడితే గడియవేసుకోకపోవడంతో.

హైమ మంచం మీద కూర్చున్నాను నేను. మెల్లగా ముందుకు వంగి కెంపు రంగులో ఉన్న హైమ పెదవులను చుంబించాను. కనులు విప్పి చూసింది చటుక్కున. "ఎంత ధైర్యం" నా వంక చూసి నవ్వుతూ అన్నది.

"నా దానివే నీ విప్పుడూ. అందుకే నా కా ధైర్యం" అన్నాను కాంక్షగా ఆ కళ్ళల్లోకి చూస్తూ.

"వాసూ! వెళ్ళి పడుకో" అని పైకి కోపంగా అని తిరిగి కళ్ళు మూసుకుంది.

మరోసారి హైమ పెదవులను గట్టిగా చుంబించి హైమ మీదకు జరిగాను.

అంతే. ఒక్క విసురులో నన్ను అవతలికి నెట్టి చివ్వున లేచి నిలబడింది.

"యూ ఫూల్—గెటవుట్" అంటూ పెద్దగా అరిచింది. హైమ కనులు ఎర్రగా చూస్తున్నాయి. ముక్కుపుటాలు అదురుతున్నాయి కోపంగా.

బిత్తర పోయాను.

"వాసూ! నీకే చెప్పేది—ముందు నా ఎదుటి నుండి వెళ్ళు" కోపంగా ద్వారం వైపు వేలు చూపిస్తూ మరోసారి పెద్దగా అన్నది.

అంతే—తల వంచుకుని నా గదిలోకి వచ్చి పడు




దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత. డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

ఉచితం ఉచితం !!
తెల్ల మచ్చలు
మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగులో మార్పు వస్తుంది. పరీక్షించి, మా మందు ఎంత పని చేస్తుందో చూడండి రోగ వివరాలు వ్రాసి ఉచితంగా ఒక ప్యాకెట్ మందు పొందండి.
LALIT AYURVEDIC
PHARMACY (AW)
P.O KATRI SARAI (GAYA)

ప్రోగ్రెస్®

బర్నర్
అంటే నాణ్యత
అన్న మాట అంటే
చిరకాలపు మన్నిక
ఇబ్బంది పెట్టకుండా
సేవ.
ప్రోగ్రెస్
భారతదేశంయొక్క మొట్టమొదటి
బర్నర్. ఏ తీరులో చూసినా
విలువలో నాయకత్వం వహిస్తున్నది.
ఇంటర్నేషనల్ బర్నర్
మేన్యుఫేక్చరింగ్ కం.
పోస్ట్ బ్యాగ్ నం 17610 బొంబాయి 400 064

దీర్ఘ వ్యాధులకు ఉత్తమసిద్ధవైద్యం!

నరముల బలహీనత
ధాతుపుష్టి యవ్వనశక్తి
హెర్నియా చర్మవ్యాధులకు
పోస్ట్ ద్వారా కూడా కలదు
వరిబీజం (బుడ్డ)
మూత్రవ్యాధులకు
ఆపరేషన్ లేకుండా-రండి
డా॥ దేవర, ఫోన్: 551, మార్కెట్ సమీపమున, తెనాలి.
బ్రాంచి: 26, నార్త్ బోగ్ రోడ్, మద్రాసు—17

కున్నాను. అవమానం దహించి వేస్తుంటే ఎప్పుడు నిద్ర పట్టిందో నా కైతే తెలియదు.

తెల్లవారిన తరవాత లేచి చూసేసరికి హైమ కనబడలేదు. ఆశ్చర్యంగా ఇల్లంతా వెదికితే హైమ లేదు. వెళ్ళిపోయి ఉంటుంది అని నిశ్చయించు కున్నాను. నా చూపులు డ్రాయర్ మీద పడితే అక్కడో లెటర్ కనబడింది.

విప్పి చూశాను.

"నాథా!

నేను చెప్పా చెయ్యకుండా వెళ్ళి పోవడం నీకు ఆశ్చర్యంగా ఉంది కదూ. సరే. అలా ఆశ్చర్య పడిపోతూనే ఉండు. . . నేను మా బంధువుల పెళ్ళికి వెళ్ళాను. పెళ్ళి కొడుకు తరపు వారు మా వారికి దగ్గిర బంధువులు. సరే, విచిత్ర మేమంటే ఆ పెళ్ళిలో నీ భార్యతో నాకు పరిచయం కలిగింది. అడ పెళ్ళి వారి తరపున వచ్చిందట తను. మొదట ఆమె నీ భార్య అని నాకు తెలియదు. పరిచయాల తరవాత తెలిసింది నీ భార్య అని. టెస్ట్ చెయ్య బుద్ధి పుట్టి నీ భార్యను అడిగాను "మీ వారు నిన్ను బాగా చూసుకుంటున్నారా" అని. తనేమో చాలా ప్రేమగా చూసుకుంటున్నారని చెప్పింది. ఈ కాలంలో మగాళ్ళని నమ్మకూడదని అన్నాను. తనేమో నీవు చాలా మంచి వాడవని, అపర శ్రీరామచంద్రుడివే నని తనకు నీవు దొరకడం ఎన్ని జన్మల పుణ్య ఫలమో నని చెప్పింది. పాపం వెర్రిబాగులది. నాకు తెలియనిసుగుణాలు నీలో ఈ మధ్య కొత్తగా పుట్టిన నేమో నని తెలుసుకుందామంటే అని అలా పెళ్ళి నుండి ఇలా నీ దగ్గిరకి వచ్చేశాను. పాపం నీ భార్య ఉత్త అమాయకురాలు. ఆ విషయం తను గ్రహించ లేదు. . . నేను నీకు పరాయి దాన్నేకదా. పరాయి వాడి భార్యను కోరడం నీకు తప్పు అనిపించ లేదూ. . . రాత్రే నీ నైజం తెలిసిపోయింది. మా ఆయన్ని వదిలి వేశానని నీతో చెప్పాను.నీ దగ్గరే ఉంటానని అన్నాను. ఎందుకని? అప్పటి నీ ప్రేమ ఏమైనా నీలో మిగిలి ఉందేమో నని వెదకడానికి. నీ వెంత స్వార్ధపరుడివో, పిరికివాడివో మరోసారి ఋజువు చేసుకున్నావు. నీకు చెప్పాను. మా వారిని వదిలేశానని. అదో పెద్ద అబద్ధం. ఆయన్ని ఈ జన్మకు వదలను. ఆయన లాంటి గుణవంతులు ఎంతో అరుదు. పైగా ఆయన ప్రతిరూపం నాలో పెరుగుతున్నది. ఆయన గొప్ప గుణం గురించి మచ్చుకు చెప్పమంటావా? పెళ్ళయిన కొత్తల్లో ఒకసారి చెప్పాను నీ గురించి. ఆయన నన్ను అసహ్యించుకుని ఏమన్నారో తెలుసా 'నీ లాంటి అందగత్తెను ధైర్యం గల స్త్రీని గుణవతిని వదులు కున్న వాడెవడో కాని వాడో పెద్ద ఫూల్ అయి ఉం డ వే వింకా నిన్ను ప్రేమిస్తునే ఉన్నాననుకుంటున్న వేమో. . . నో. కొద్దో గొప్పో నీ మీద ఉన్న అభిమానం రాత్రితో చచ్చిపోయింది. నన్ను నీ దగ్గిర ఉండనియ్యి నాథా అన్నప్పుడు నేను నీకు అక్కర లేకపోయాంగా, నా శరీరం మాత్రం నీకు కావలిసి వచ్చిందా. నే నంత ఫూల్ని కాదు. యూ ఆర్ ఎ ఫూల్.

హైమ."

అచేతనంగా ఉండి పోయాను ఆ లెటరు చదివి.

*

డా॥ పి.వి.కె. రావ్, B.A.



సెక్స్ స్పెషలిస్ట్
(వైద్య విద్యాక-వైద్యాచార్య)
వివాహము వాయిదా వేయ నవసరము లేదు. దుర్భ్యాస ములవలన కలిగిన నరముల బలహీనత, ముఖ్యవ్యాధులకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా కూడ చికిత్స కలదు ... ...

రావూస్ క్లినిక్,
టి.బి.రోడ్, తెనాలి. ఫోన్. 700.

అతకు పందిరే అందం.....
మహిళకు




PHONES:235, RESI.:785

తయారుచేయువారు:
శ్రీ గోల్డు కవరింగ్ వర్క్సు Regd
P.B.No.35, శ్రీ మహల్, మచిలీపట్నం-A.P.

అంతర్రాతీయ 50 రవ్వల
ఆటొమాటిక్ పిస్టల్
(లైసెన్సు అక్కరలేదు)

గట్టి లోహంతో ఆధునిక సాంకేతిక విధానంతో చెయ్యబడింది. మిమ్ము వన్య మృగములు, దొంగల బారి నుండి కాపాడుతుంది. మిరుమిట్లు గొలిపే





మంటను వెలువరిస్తూ పెద్ద శబ్దం చేయును. వెల: లెదర్ కేసు, బెల్టుతో సహా రు. 62—50. 200 రవ్వలు ఉచితం. అదనపు రవ్వలు 100 రు. 3/— పోస్టేజి రు 7—50. ప్రతి బట్వాడాకూ రు. 7—50 అడ్వాన్సుతో ఆర్డరు పంపండి

VENUS AGENCIES (8)
Mahavir Ganj, Aligarh (UP)

అజంతా
టూత్ బ్రష్‌లు

కుటుంబములో
అందరికి
అనేక ఆకారములలోను,
సైజులలోనూ వైజ్ఞానికంగా
డిజైను చేయబడినవి.

Ajanta




ది బొంబే బ్రష్
కంపెనీ ప్రై. లి.,
493, ఆర్థర్ రోడ్,
బొంబాయి-400 034.

RB/BB/TEL/18